# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

పత్రికా ప్రకటన. తేదీ.21.11.2024.

**<u>* రోడ్డు ప్రమాదాల నివారణ, రహదారి భద్రతా అవగాహన కార్యక్రమం లో బాగంగా విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించిన ఎన్.టి.ఆర్.జిల్లా పోలీసులు.*</u>**

**నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజశేఖర్ బాబు , ఐ.పి.ఎస్.**, గారి సూచనలతో ట్రాఫిక్ డి.సి.పి. ఎమ్.కృష్ణ మూర్తి నాయుడు గారు ఆద్వర్యంలో ఐదవ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీ వై.రవికుమార్ గారు వారి సిబ్బందితో కలిసి ఈ రోజు ది.21.11.2024 తేదిన కృష్ణ లంక పోలీస్ స్టేషన్ పరిధిలోని సిద్ధార్థ మహిళా కళాశాల విద్యార్థులకు రహదారి భద్రతా నియమాల గురించి మరియు సురక్షిత, ప్రమాద రహిత ప్రయాణం, రోడ్డు ప్రమాదాల నివారణ అదే విధంగా ట్రాఫిక్ రద్దీ నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనల ఆవశ్యకతపై కళాశాలలు విద్యార్థులకు ,ట్రాఫిక్ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది.*

ఇప్పటి వరకు జరిగిన రోడ్డు ప్రమాదాలను పరిశీలిస్తే ఎక్కువ శాతం మానవ తప్పిదాల వలన, డ్రైవర్ల నిర్లక్ష్యం వలన ప్రమాదాలు సంభవిస్తున్నాయన్న విషయం ప్రజలు గ్రహించి తమకు తాము అవగాహన, ఆలోచనతో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ రోడ్డుపై వెళ్ళే క్రమంలో అప్రమత్తంగా వ్యవహరిస్తే తప్పకుండా ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గుముఖం పడతాయని, ప్రమాదాలు జరిగిన అనంతరం బాధ పడేకంటే, ముందుగానే సురక్షిత డ్రైవింగ్ మరియు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చునని, ఎక్కువ మంది అవగాహనా లోపం, అధిక వేగం, నిర్లక్ష్యం, మద్యం సేవించి వాహనాలు నడుపడం, సెల్ఫోన్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్, ఓవర్ టేకింగ్, తదితర తప్పుల వలన ప్రమాదాల బారిన పడటమే కాకుండ ఎదుటి వారిని కూడా ప్రమాదాల బారిన పడే అవకాశం ఉన్నదని, దీని వలన ఎంతో మంది రోడ్డు ప్రమాదాలలో దుర్మరణం పాలవుతున్నారని మరియు చాలా మంది క్షతగాత్రులు అవుతున్నారన్నారు మరియు వారి కుటుంబ సభ్యులు రోడ్డున పడుతున్నారు. మోటారు వాహనచట్టలను లోబడి డ్రైవింగ్ చేయాలని, కళాశాల విద్యార్థులు సాయంత్రం ప్రతిరోజు బస్సులు ఎక్కే క్రమంలో రోడ్డు ప్రక్కనే వేచి ఉండాలని రోడ్డు మధ్యలోకి రావడం వలన ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయని అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగినది.

ఈ కార్యక్రమం లో ట్రాఫిక్ డి.సి.పి. ఎమ్.కృష్ణ మూర్తి నాయుడు గారు ఆద్వర్యంలో ఐదవ వ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీ వై.రవికుమార్ గారు, ఆర్.యస్.ఐ.లు జె.లోవరాజు గారు, శ్రీ జి.వి.ఎన్.కుమార్ గారు, సిద్ధార్థ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి కల్పన గారు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

* * *